క్లుప్తంగా

నిత్య సహస్రనామ కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

మీర్‌పేట: శ్రావణమాస ముగింపు అమావాస్య సందర్భంగా మీర్‌పేట శివసాయినగర్‌లోని శ్రీ గౌరీ నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో శనివారం నిత్య సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నెలరోజుల పాటు జరిగిన ప్రత్యేక పూజల్లో దేవాలయ కమిటీ, శ్రీ గాయత్రీ సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారని అర్చకుడు ఎం. వి.కృష్ణారావు తెలిపారు.

మహేశ్వరం తహసీల్దార్‌గా చిన్నఅప్పలనాయుడు

మహేశ్వరం: మహేశ్వరం మండల తహసీల్దార్ సైదులు నందిగామ మండలానికి బదిలీ అయ్యారు. శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తహసీల్దార్‌ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇబ్రాహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా విధులు నిర్వహిస్తున్న పి.చిన్నఅప్పలనాయుడు మహేశ్వరం తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. మహేశ్వరం మండల తహసీల్దార్‌గా పనిచేసిన సైదులు 2024 సంవత్సరం సెప్టెంబర్‌లో విధుల్లో చేరా రు. సంవత్సరం తిరగకముందే తహసీల్దార్ బదిలీ కావడంపై మండల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అధికార, ప్రతిపక్ష నేతల రాజకీయ ఒత్తిడిల కారణంగానే తహసీల్దార్ తక్కువ కాలం పని చేసి బదిలీ అయ్యారని స్థానికులు పేర్కొంటున్నారు.

పట్టపగలు వెలుగులు



గాంధీనగర్ మెయిన్‌రోడ్డులో పగలు వెలుగుతున్న లైట్లు

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని శ్రీనిలయ టౌన్ షిప్, గాంధీనగర్ నుంచి పెద్దబావి ఫంక్షన్ హాల్ వరకు బడంగ్‌పేట టూ నాదర్‌గుల్ ప్రధాన రోడ్డులో శనివారం పట్టపగలే లైట్లు వెలుగుతున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఈ లైట్లు వెలుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి లైట్లకు ఆన్, ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గణేశ్ మండపాల నిర్వాహకులతో సమీక్ష

బడంగ్‌పేట్: మున్సిపల్ కార్పొరేషన్‌లోని సమావేశ మందిరంలో శనివారం గణేశ్ మండపాల నిర్వాహకులతో కమిషనర్ పి.సరస్వతి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వాటర్‌వర్క్స్, అటవీ అధికారులు, విద్యుత్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, దేవాదాయ తదితర శాఖల నుంచి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులతో ఆమె మాట్లాడుతూ.. గణేశ్ మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నియమాల గురించి వివరించారు. అనంతరం వంద రోజుల కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న కార్యక్రమ వివరాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏఎంసీ జాన్ కృపాకర్, ఆర్‌ఓ వేణు గోపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అనూష, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అమావాస్య హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

కందుకూరు: మండలంలోని పులిమామిడి పరిధిలోని శ్రీనిఖిల్ చేతనా కేంద్రంలో అమావాస్యను పురస్కరించుకొని శనివారం బ్రహ్మశ్రీ గురుజీ అనిల్‌కుమార్‌జోషి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా హోమం నిర్వహించి పూర్ణాహుతి చేశారు. అనంతరం భక్తులకు గురుజీ ఆశీర్వాదాలతో పాటు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆయన ప్రవచనాలు చేశారు. మళ్లీ వచ్చే అమావాస్య వరకు చేయాల్సిన భగవంతుడి జపాలను గురించి వివరించారు. నిత్యం కొంత సమయాన్ని సాధనకు కేటాయించాలని సూచించారు. దీంతో మనోస్థైర్యం పెంపొంది సమర్థవంతమైన నిర్ణయాలను తీసుకొని ముందుకు సాగవచ్చన్నారు. సమస్యలను పరిష్కరించుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమాలకు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

నవ్విపోదురు గాక..

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తాం. వాటిని ప్రీ స్కూళ్లుగా మారుస్తాం. చిన్నారులకు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తామని అధికారులు, పాలకులు పదేపదే చెబుతున్నారు. కానీ వాస్తవ రూపం అందుకు విరుద్ధంగా ఉంది. అందుకు నిదర్శనం ఈ చిత్రంలో కనిపిస్తున్న బడే..

- శిథిల భవనంలో అంగన్‌వాడీ కేంద్రం
- చుట్టూ అపరిశుభ్రత వాతావరణం
- 35 ఏళ్లుగా కొనసాగుతున్న బడి
- చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యం పట్టని వైద్య సిబ్బంది
- ప్రశ్నార్థకంగా ప్రీ స్కూల్ ఏర్పాటు!



సుల్తాన్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రం (ఇన్‌సెట్లో) మరుగుదొడ్డి దుస్థితి

బడంగ్‌పేట్: బడంగ్‌పేట మునిసిపల్ కార్పొరేషన్ పరిధి సుల్తాన్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థలో ఉంది. చుట్టూ అపరిశుభ్రత వాతావరణం. వెరసి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అది ఎప్పుడు కూలుతుందో తెలియని దుస్థితి. చిన్నారుల విద్య సంగతి ఎలా ఉన్నా.. కనీస వారి సంరక్షణను పట్టించుకునే నాథుడేకరువయ్యారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. 35 ఏళ్లుగా ఈ బడి స్థితిగతిని ఎవరూ ఎరడగం లేదని ఆరోపిస్తున్నారు. నవ్విపోదురు గాక నాకేమిసిగ్గన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పాలకులు, అధికారుల తీరును దుయ్యబట్టారు.

ముప్పు అని తెలిసినా..

వెంకటాపూర్ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు సుల్తాన్‌పూర్ ఆమ్లెట్ విలేజ్‌గా కలిసి ఉండేది. ప్రస్తుతం కార్పొరేషన్ పరిధిలో ఉంది. ఆ గ్రామంలో 1989లో నిర్మించిన ఈ అంగన్‌వాడీ సెంటర్ పూర్తిగా మసకబారింది. నెర్రలు వారిన గోడలు, నాచుపట్టి దర్శనమిస్తోంది. పైకప్పు కురుస్తోంది. చెత్తతో నిండిన తరగతి గదులు, ఉపయోగం లేని మరుగుదొడ్లు వెరసి చిన్నారుల ఆరోగ్యానికి శాపంగా మారింది. చిన్నారుల భద్రతకు తీవ్రమైన ముప్పుగా ఈ భవనం మారింది. కేంద్రం దుస్థితి సరిగా లేకపోయినా.. ప్రమాదమని తెలిసినా తమ పిల్లలను తల్లిదండ్రులు ఇక్కడికి పంపిస్తుండటం గమనార్హం.

నర్సులు రావడం లేదు

ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులతో పాటు గర్భిణులకు బలవర్ధమైన ఆహారం గుడ్లు తదితర పదార్థాలు అందచేస్తారు. గర్భిణులు, చిన్నారుల బరువు తూచేందుకు, ఇతర వైద్యం అందించేందుకు వైద్యులు, నర్సులు, ఏఎమ్ఎన్‌లు, సిబ్బంది గ్రామాలను విజిట్ చేస్తారు. కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదు. సుల్తాన్‌పూర్‌కు వైద్యులు రాక రెండేళ్లు దాటిందని స్థానికులు చెబుతున్నారు.

పునరుజ్జీవం పోయాలి

శిథిలావస్థలో ఉన్న భవనంలో అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతున్నప్పటికీ.. మాత శిశు సంక్షేమం శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధ్వానంగా భవనం.. చుట్టూ అపరిశుభ్రత గురించి పట్టించుకోవడం లేదని, చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని మరిచారని విమర్శిస్తున్నారు. సెంటర్లను పర్యవేక్షించే సూపర్‌వైజర్ ఏమయ్యారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, అంగన్‌వాడీ కేంద్రానికి పునరుజ్జీవం పోయాలని కోరుతున్నారు.

త్వరలోనే వరద కాలువ పనులు పూర్తిచేస్తాం



వరదకాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: నియోజకవర్గ అభివృద్ధికి గతంలోనే నిధులు మంజూరైనా కొన్ని పనులు ఇంకా కార్యరూపం దాల్చలేదని, వెంటనే ఆ పనులను సకాలంలో పూర్తిచేయాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌ను కోరారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆగమయ్యనగర్, కాస్మోపాలిటన్‌కాలనీ, ఓల్డ్ విలేజ్, వీకర్‌సెక్షన్‌కాలనీలలో శనివారం ఆయన జెడ్సీతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆగమయ్యనగర్‌కాలనీలో నిర్మిస్తున్న వరదకాలువ పనులను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కాస్మోపాలిటన్‌కాలనీలోని పార్కు అభివృద్ధి, ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కాముకి కాంత, కుమ్మరిబస్తీలోని నిలిచిపోయిన కమ్యూనిహాళ్లకు నిధులు మంజూరు చేయించి పూర్తి చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విఠల్ రెడ్డి, జగదీష్‌యాదవ్, నర్సింహ్మగౌడ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

హస్తినాపురం: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సూచించారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని ద్వారకానగర్‌కాలనీలో శనివారం ఆయన జెడ్సీ హేమంత్ కేశవ్‌పాటిల్‌తో కలిసి పర్యటించారు. ఎన్నికల ముందు వరదనీటి డ్రైన్స్ పనులు పూర్తిచేశామన్నారు. రోడ్డు పనుల్లో భాగంగా డీఆర్‌డీఎల్ కాలనీ, ద్వారకానగర్ కాలనీల రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని జెడ్సీకి వివరించారు. వారి వెంట రమావత్ పద్మానాయక్ , శ్రీనివాస్‌నాయక్ ఉన్నారు.

బాలాపూర్ గణనాథుడి దర్శనానికి ఆహ్వానం



పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న పారిజాత, నిర్వాహకులు

బడంగ్‌పేట్: ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణనాథుడిని దర్శించుకోవాలని శనివారం పలువురి మంత్రులను మాజీ మేయర్ చిగురింత పారిజాత ఆధ్వర్యంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులతో కలిసి ఆహ్వానించారు. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ తదితరులను కలిసి శాలువాలతో సన్మానించి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి నిర్వాహకులు టీకుల సుధాకర్‌రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, తూళ్ల నరహరిగౌడ్, దయాకర్ రెడ్డి, వంగేటి రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



దీక్షలో చేపడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

హయత్‌నగర్: ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ(స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో శనివారం హయత్‌నగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఫీజు రీయింబర్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల ఊసే ఎత్తడం లేదని, విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హరీష్, సూర్య, పాష, ప్రణయ్, వంశి, సాయి పాల్గొన్నారు.

శ్రీఛత్రగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో పూజలు



స్వామివారి పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

తుక్కుగూడ: పురపాలిక పరిధిలోని జెన్నాయిగూడ శ్రీఛత్రగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం ఘనంగా అమావ్యాస వేడుకలు నిర్వహించారు. శ్రావణమాసం చివరిరోజు కావడంతో స్వామివారికి ప్రత్యేకలంకరణ, పూజలు చేశారు. అనంతరం ఆలయ మాఢ వీధుల్లో స్వామి పల్లకీసేవ ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు అజయ్‌శర్మ, మురళీశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్

సైదాబాద్: డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్‌రెడ్డి సూచించారు. శనివారం ఆమె ఎల్‌సీహెచ్ కాలనీ, శంకేశ్వరబజార్, కరణ్‌బాగ్ కాలనీల్లో పర్యటించారు. ఎల్‌సీహెచ్ కాలనీలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. కాలనీల్లో కలుషిత నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా కాలనీవాసులు ఆమె దృష్టికి తెచ్చారు. వెంటనే ఆమె వాటర్‌వర్క్స్ మేనేజర్ శ్రవణ్‌కుమార్‌కు సమాచారమిచ్చి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా కరణ్‌బాగ్ కాలనీలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో అధికారులను కోరారు.

యువత రక్తదానం చేయాలి

మలక్‌పేట: రక్తదానం చేయడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ప్రపంచ సోదర దినోత్సవం సందర్భంగా రాజయోగిని ప్రకాశమణిజీ 18వ, ఆరోహణ దినోత్సవం పురస్కరించుకుని అక్బర్‌బాగ్‌లోని బ్రహ్మకుమారీస్ సెంటర్‌లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. భారత ప్రభుత్వం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, ఐఎస్‌బీటీఐ, రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా, రోటరీ ఇంటర్ నేషనల్, లయన్స్ ఇంటర్ నేషనల్ వంటి సంస్థల సౌజన్యంతో బ్రహ్మకుమారీస్ సోషల్ సర్వీస్ వింగ్ ఆధ్వర్యంలో తలసీమియా బాధితుల కోసం చేపట్టిన శిబిరంలో రక్తదానం చేసిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీకే ఉమారాణి, డాక్టర్ రవి, సిస్టర్, బ్రదర్స్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన..

చాదర్‌ఘాట్: అజంపురా డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పరిశీలించారు. అజంపురా టార్జాన్ పార్క్‌లో చిన్నారుల కోసం రూ.36 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మైదానం, పార్కు పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రంథాలయం పనులను త్వరగా పూర్తి చేయాలని డివిజన్‌లో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలన్నారు.



రక్తదాతలకు సర్టిఫికెట్ ఇస్తున్న ఎమ్మెల్యే బలాల

స్వర్ణకార సంఘం కమిటీ ఎన్నిక



స్వామివారి పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

కందుకూరు: కందుకూరు మండల స్వర్ణకార సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో స్వర్ణకారులు సమావేశమై కమిటీని ఎన్నుకొని ప్రకటించారు. స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా సిరిగిరి ముకుందంచారి, ఉపాధ్యక్షుడిగా బొడ్డుపల్లి రమేశ్‌చారి, ప్రధాన కార్యదర్శిగా కురేల్ల నర్సింహాచారి, కోశాధికారిగా కాసోజు శివప్రసాద్‌చారిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పాండురంగాచారి, అజయ్, శివకుమార్, సనత్‌కుమార్, రమేశ్, విఠల్, శివ, సుబ్రమణ్యం, కిషోర్‌చారి పాల్గొన్నారు.



నేదునూరులో లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- రేషన్‌కార్డుల పంపిణీలో కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుష్పదర్శన్, ఇందిరమ్మ కమిటీ మండల కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, పీఏసీఎస్ డైరెక్టర్ సాధ పాండురంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జి.శమంతప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నేదునూరులో మంజూరైన 77 రేషన్ కార్డులను లబ్దిదారులకు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ చొరవతో తమ గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇప్పటివరకు రూ.30 కోట్ల మేర వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ఊహించని విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కొనియాడారు. గ్రామం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏ.బాలయ్య, ఎస్.నాగరాజు, జి.సంజీవరెడ్డి, నాయకులు బొర్ర సురేష్, ఎస్.మాధవరెడ్డి, గడిగె రాములుగౌడ్, మర్ల రాములు, రాకేశ్‌గౌడ్, మహేశ్, మహేందర్, రాములు, శివశంకర్, ప్రవీణ్‌రెడ్డి, భాస్కర్, పాండు, శ్రీరాములు, సలీం, సల్మాన్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువును అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే సబితారెడ్డి



పెద్ద చెరువు వద్ద అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

మీర్‌పేట: పెద్ద చెరువును అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మీర్‌పేట పెద్దచెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుందరీకరణలో భాగంగా పెద్ద చెరువు ఆహ్లాదం కోసం పార్కును అభివృద్ధి చేయడంతో పాటు వాకింగ్ ట్రాక్‌కు ఇరువైపులా పూల మొక్కలను ఏర్పాటు చేశామన్నారు. మిగతా పనులను కూడా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మీర్‌పేట బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి, స్థానిక నాయకులు జటావత్ శ్రీనునాయక్, దోమలపల్లి రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రజల్లో మమేకమైన వారే నాయకులు



కార్పొరేటర్‌కు పుస్తకాన్ని అందజేస్తున్న బండారు దత్తాత్రేయ

నాగోలు: నిత్యం ప్రజల్లో మమేకమైన వారే నాయకులుగా ఎదుగుతారని హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం ఆయన నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ నివాసానికి వచ్చి ఆయన రచించిన ప్రజలకథే నా ఆత్మకథ పుస్తకాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవులు శాశ్వతం కాదని రాజకీయాలను కూడా కేవలం ఎన్నికలకే పరిమితం చేస్తూ సమష్టిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడాలన్నారు. కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్ కుటుంబం పూర్వం నుంచి పేద ప్రజల పట్ల సేవా భావంతో మెలిగేదని ఆయన గుర్తు చేశారు. అనంతరం కార్పొరేటర్ దత్తాత్రేయకు శాలువాలతో సత్కరించి గొంగడిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, మల్లేష్, సంజీవరెడ్డి, వినోద్ రెడ్డి, శివ శంకర్,విజయ్ శంకర్, పంగ శ్యామ్ కుమార్, రావుల శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ నూకల పద్మా రెడ్డి, జక్క గీత రెడ్డి, కాలం శెట్టి లయ, సరస్వతి,మమత, వినోద్ యాదవ్,నరేష్ యాదవ్, యశ్వంత్,శివకుమార్, మునిందర్ పాల్గొన్నారు.

సురవరం ఆశయ సాధనకు కృషి



చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

సైదాబాద్: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని ఐఎస్‌సదన్ డివిజన్ సీపీఐ కార్యదర్శి షేక్ మహమూద్ అన్నారు. శనివారం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధి సింగరేణి కాలనీలోని గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సీపీఐ నాయకులతో కలిసి సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో శంకర్ నాయక్, సక్రిబాయి, దశరథ్, రూప్‌సింగ్, రేష్మా, వెంకటేష్ పాల్గొన్నారు.

సురవరం చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

మన్సూరాబాద్: సురవం సుధాకర్‌రెడ్డి చరిత్రను పాఠ్యంశాల్లో చేర్చాలని సీపీఐ ఎల్‌బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి కోరారు. సీపీఐ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లో శనివారం సురవరం సంతాప కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శేషరాజుపల్లి శ్రీదేవి, సుజాత, సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, బొంగు అరుణ్‌కుమార్‌గౌడ్, సరిత, అరుణ, పారిజాత, యమున, సుమతి, జ్యోతి పాల్గొన్నారు.

ఎస్‌కే దాంగే భవన్‌లో..

నాగోలు: సురవరం సుధాకర్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర ప్రజా సంఘాల సబ్ కమిటీ సభ్యుల బొడుపల్లి కృష్ణ అన్నారు. న్యూనాగోలులోని ఎస్‌కే దాంగే భవన్‌లో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సురవరం విద్యార్థి దశ నుంచే భారత దేశ అగ్ర నాయకుడిగా ఎదిగిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, కుమార స్వామి, నర్సింహ పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

దిల్‌సుఖ్‌నగర్/ఎల్‌బీనగర్: : నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్ సుజాత సూచించారు. శనివారం కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ సమితి సభ్యులతో ఆర్‌కేపురంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నిమజ్జనం సందర్భంగా సరూర్ నగర్ చెరువు కట్టపైన 10 మంది గజ ఈతగాళ్లు, 200సీసీ కెమెరాలు, 1500 స్ట్రీట్‌లైట్లు బారికెడ్లు,తాగునీరు సమాకూర్చమన్నారు. మండపాలు, చెరువుల, బేబీ పాండ్ల వద్ద ఎప్పటికప్పడు వ్యర్థాలను తొలగించాలన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు రాధా ధీరజ్‌రెడ్డి, నాయికోటి పవన్ కుమార్, ఆకుల శ్రీవాణి, రంగ నర్సింహా గుప్తా, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, ఎస్‌ఈ వి. అశోక్ రెడ్డి, కాశిరెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్ సర్కిల్ కార్యాలయంలో...

ఎల్‌బీనగర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులతో వినాయక చవితి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బానోతు సుజాత నాయక్ ఉన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు



విజేతలతో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ ఈవో సుకన్య

మలక్‌పేట: హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సైదాబాద్ జోన్‌లో మూడ్రోజులుగా నిర్వహించిన క్రీడాపోటీలు శనివారం ముగిశాయి. మూసారంబాగ్ స్వామి వివేకానంద సెంటనరీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ముగింపు వేడుకలకు కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, సైదాబాద్ డిప్యూటీ ఈవో సుకన్య హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల పట్ల తగిన ప్రోత్సాహం అందిస్తే మరింత రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఓం హరికృష్ణ, సుమ, సునీల్‌కుమార్, నరసింహారావు, శుక్రునాయక్, విక్రమ్, స్వరూప, రంజిత్, సాగర్, రాధిక, పాల్గొన్నారు.